సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 29 జనవరి 2025 పేజీలు 8



APPSC గ్రూప్-1 మెయిన్స్..
అందరూ రాసేవి రాయవద్దు..



# రైల్వేలో 32,438 ఉద్యోగాల భర్తీ

SSC, RRB, Police Exams Reasoning

సివిల్స్ నోటిఫికేషన్




ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



కరెంట్ అఫైర్స్




బయాలజి

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్

# అందరూ రాసేవి రాయవద్దు...!

ఎట్టకేలకు ఎ.పి.పి.యస్.సి. గ్రూప్-1 మెయిన్స్ తేదీలను విడుదల చేసింది. మే 2025కి మెయిన్స్ ముహూర్తం ఫిక్స్ చేసింది. మూడు నెలల సమ యాన్ని మెయిన్స్‌కి ఇచ్చింది. నిజానికి గ్రూప్-1 పోస్టులు గట్టిగా కొట్టాలి అనుకున్న వారికి ఈ మూడు నెలల సమయం సరిపోదు. అయితే మరె ట్లాగ! కనుకనే గ్రూప్-1 అయినా, సివిల్స్ అయినా చదివే సరైన పద్ధతి ఏంటంటే ముందుగానే కనీ సంలో కనీసం ఆరు నుండి ఎనిమిది నెలల సమయం తీసుకొని మెయిన్స్ సబ్జెక్టులును ప్రిపేర్ కావాలి. అవుతూ లైట్‌గా ప్రిలిమ్స్ ప్రిపరేషన్ చేస్తూ పోవాలి. ఇంకా ప్రిలిమ్స్ గట్టిగా రెండున్నర నెలలు ఉందనగానే, ప్రిలిమ్స్ పైనే కూర్చోవాలి. ఈ పద్ధ తిన, ఈ మెథడ్‌లో ప్రిపేరయిన వారిలో ఎక్కువ మంది ప్రస్తుతం మెయిన్స్ రాయబోతున్నారు. అసలు మెయిన్స్‌కి ఏమీ ప్రిపేర్ అవ్వకుండా, ప్రిలిమ్స్‌కి ప్రిపేరయ్యి దానిని క్లియర్ చేయవచ్చు. కానీ మెయిన్స్‌కి బర్డెన్ అవుతుంది.

**గ్రూప్-1 మెయిన్స్‌కి పోటీ ఎలా? ః**

- ప్రస్తుతం గ్రూప్-1 మెయిన్స్‌కి ఐదువేల మంది లోపే పోటీ ఉంది. ఇందులో కూడా గట్టిగా మాట్లాడితే ఒక 700 మంది మధ్యన పోటీ ఉండవచ్చు. మరి పోస్టులు వందలోపే ఉన్నాయి కదా! మాస్టారూ! అని మీరు అడగవచ్చును. మరి ఈ 700 మంది టఫ్ పోటీదారుల నుండి పోస్టు కొట్టుకొని బయటపడే విషయం అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుంది. మెయి న్స్‌లో మీరెంచుకున్న ప్రశ్నలు రాసే పద్ధతి, సమయ నిర్వహణ, వీటితో పాటు జనరల్ ఇంగ్లీష్ పేపర్ మరియు జనరల్ తెలుగు పేపర్ లలో ఉత్తీర్ణులు అవడంపై కూడా మీ విజయా వకాశాలు బలపడతాయి. అనంతరం మళ్ళీ ఎటూ మౌఖిక పరీక్ష ఉంటుంది కాబట్టి అక్కడ కూడా మీరు రాణించడాన్ని బట్టి అంతిమ ఫలితం ఉంటుంది. కనుక పోటీ పరీక్షలలో గెలిచే సూత్రం ఏంటంటే, మీకు మీరే పోటీ, మీకెవరూ లేరు సాటి!.

**జనరల్ ఇంగ్లీష్ - జనరల్ తెలుగు ః**

- ఈ రెండు పేపర్లు క్వాలిఫైయింగ్ నేచర్ కలిగిన పేపర్లు. వీనిలో జస్ట్ పాసయితే చాలు, పదవ తరగతి ఇంగ్లీష్, పదవతరగతి తెలుగు వ్యాక రణం స్థాయిలో ఈ రెండు పేపర్లుంటాయి. ఆంగ్లం, తెలుగులపై కనీస పరిజ్ఞానం ఉన్నవారు ఈ క్వాలిఫై పేపర్లు రెండూ పాసవుతారు. ఇక్కడ చిక్కు ఏమంటే, ఇంగ్లీష్ పేపర్‌లో ఫెయిల్ అవ్వడం అనేది ఈ మధ్యన మెయిన్స్‌లో ఎక్కువగా జరుగుతుంది. మెయిన్స్ పేపర్లన్నీ జబర్దస్త్‌గా ప్రిపేరయి జనరల్ ఇంగ్లీష్‌లో పాసయే అవకాశాన్ని మిస్ చేసుకున్నవారెందరో ఉన్నారు కనుక చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి అన్నది ఇంగ్లీష్ పేపర్ పట్ల కొనసాగించాలి. జనరల్ తెలుగు, జనరల్ ఇంగ్లీష్‌లలో ఉత్తీర్ణుల యితేనే మిగిలిన అసలయిన మెయిన్స్ పేపర్లు దిద్దేది. లేకపోతే పక్కన పెడతారు. ముందుగా మెయిన్స్‌లో దిద్దే రెండు పేపర్లు జనరల్ తెలుగు మరియు జనరల్ ఇంగ్లీష్‌లోని గుర్తుంచుకోండి.

**ప్రస్తుతం గ్రూప్-1 మెయిన్స్‌కి ఐదువేల మంది లోపే పోటీ ఉంది. ఇందులో కూడా గట్టిగా మాట్లాడితే ఒక 700 మంది మధ్యన పోటీ ఉండవచ్చు. ఈ 700 మంది టఫ్ పోటీదారుల నుండి పోస్టు కొట్టుకొని బయటపడే విషయం మెయిన్స్‌లో మీరెంచుకున్న ప్రశ్నలు రాసే పద్ధతి, సమయ నిర్వహణ అనేక అంశాల మీద ఆధారపడి ఉంటుంది. పోటీ పరీక్షలలో గెలిచే సూత్రం ఏంటంటే, మీకు మీరే పోటీ, మీకెవరూ లేరు సాటి!.అందరూ రాసేవి రాయకుండా, డిఫ్రెంట్‌గా రాస్తూ, మీదైన శైలి చూపిస్తే కాబోయే గ్రూప్-1 విజేతలు మీరే!**



**డిస్క్రిప్టివ్ రాయడం ః**

- నేటి కాలంలో రాసే అలవాటు తప్పింది. ఫోనులో చూసేదే ఎక్కువ ఉంది. ఒకప్పుడు ఉత్తరాలన్నా రాసేవారు. నేడు అదీలేదు. కానీ గ్రూప్-1 జాబ్ కొట్టాలంటే విశ్లేషణాత్మకంగా రాయడం నేర్చుకోవాలి. మీకు ఏ భాషలో అయితే మీ భావాలను సులువుగా, సౌలభ్యంగా వ్యక్తీకరించగలరో అదే భాషను (తెలుగు భాష లేదా ఆంగ్లభాష) ఉపయోగించాలి. అదే భాషలో రాయాలి. ఫలానా భాషకు ఎక్కువ మార్కులు వేస్తారు, తెలుగులో మెయిన్స్ రాస్తే తక్కువ మార్కులు వేస్తారు అనేది అపోహ మాత్రమే. అయితే అది ఏ భాష అయినా మీరు రాసేది సులువుగా, స్పష్టంగా, డొంక తిరుగుడు లేకుండా ఉండాలి. అంటే సూటిగా, స్పష్టంగా, క్రిష్టల్ క్లియర్‌గా రాయాలి. మీకు పట్టులేని ప్రశ్నలను పట్టుకొని ఏదేదో రాస్తే కుదరదు.
- రెండోది, మీరు రాసింది పేపర్ దిద్దే ప్రొఫెసర్లు పూర్తిగా చదివిన అనంతరమే మార్కులు వేస్తారు. ఇక్కడ మీకున్న సబ్జెక్టుపై కమాండ్, మీరు రాసే పద్ధతికి దిద్దేవారు ఫిదా కావాలి. ఇంకోటి, మీరు రాసే స్క్రిప్ట్ దిద్దేవారికి అసలు ముందుగా అర్థం కావాలి. డిగ్రీ అర్హత అన్నారు కదా అని డిగ్రీలో రాసినట్లు రాస్తే కుదరదు. మీరు రాసిన స్క్రిప్ట్ సింధూ నాగరికత కాలం నాటి స్క్రిప్ట్‌లా కాకుండా ఎదుటివారికి అర్థం కావాలి. అర్థం కాకపోతే మీ స్క్రిప్ట్‌ని కష్టపడి చదివి మార్కులు వేయవలసిన అవసరం పేపర్ దిద్దే ప్రొఫెసర్‌కి ఉండదు. గుర్తించండి.

**విశ్లేషణాత్మకం ః**

- అంటే ఎనలైజింగ్. ఒక విషయం జాతీయ స్థాయిలో జరిగింది. దానిని మీరు ఎలా చూస్తున్నారు? ఒక న్యూస్‌లా చూస్తున్నారా? లేదా 'వ్యూ'తో చూస్తున్నారా? చూస్తే దానిని ఒక కాబోయే ఆఫీసర్‌గా ఎలా విశ్లేషించుకుంటారు అన్నది విశ్లేషణాత్మకత. ఈ విధానం మెయిన్స్‌లోని పేపర్-1 జనరల్ ఎస్సే పై ప్రయోగించాలి. ఒక్క జనరల్ ఎస్సే పేపర్‌నే ఎక్కువగా విశ్లేషణాత్మకంగా ఉంటుంది. ఇలానే రాయాలి. అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో ప్రశ్నలను జనరల్ ఎస్సే పేపర్ కింద అడుగుతారు. కనుక ఒక మంచి న్యూస్ పేపర్ పై ఆధారపడి జనరల్ ఎస్సే రాయడంపై పట్టు సంపాదించాలి.

**మిగిలిన మెయిన్స్ పేపర్లు ః**

- మెయిన్స్‌లో రెండో పేపర్‌లో ఇండియన్ హిస్టరీ మరియు ఆంధ్రా హిస్టరీ మరియు ఇండియా, ఎ.పి., జాగ్రఫీలు ఉన్నాయి. ఇండియన్ హిస్టరీ మరియు ఎ.పి. హిస్టరీలు 100 మార్కులకు మరియు జాగ్రఫీ 50 మార్కులకు ఉంటుంది. మొత్తం 150 మార్కులు. ఇందులో సివిల్స్ రాస్తూ గ్రూప్-1 మెయిన్స్ రాయబోతున్న వారు ఆంధ్రా హిస్టరీపై దృష్టి పెట్టాలి. హిస్టరీలో, జాగ్రఫీలో విశ్లేషణ కన్నా వాస్తవాలకి పెద్ద పీట వేసి రాస్తే మంచిది. ఇక మూడవ పేపర్ పాలిటీ.. గవర్నెన్స్ ఎథిక్స్. మీరు కాబోతున్న పాలకులు కనుక ఈ మూడో పేపర్‌ని మరింతగా విశ్లేషించి రాయవచ్చు. రేపు మీరు గ్రూప్-1 ఆఫీసర్‌గా రాణించడానికి పాలిటీ పేపరే ముఖ్యమైనది.
- ఇక నాలుగవ పేపర్ ఎకానమి. ఇందులో కరెంట్ ఎకానమీ అంశాలు జోడించి రాస్తే మంచి మార్కులు పడతాయి. ఇది గుర్తించండి. చివరి పేపర్ ఐదవది సైన్స్ & టెక్నాలజీ మరి యు పర్యావరణం. నేడు చాలామంది ప్రపంచం మారుతోంది... మారుతోంది అంటుంటారు. దీనికి కారణం సైన్స్ & టెక్నాలజీ. అలానే భూగోళం వేడెక్కుతోంది అంటారు. కారణం పర్యావరణం దెబ్బ తినటం. సూక్ష్మంగా ఈ రెండు అంశాలను పరిశీలించి ఒక శాస్త్రవేత్తలా మారి ఈ పేపర్ రాయాలి.

**ఏది ఏమయినా అందరూ రాసేవి రాయకుండా, డిఫ్రెంట్‌గా రాస్తూ, మీదైన శైలి చూపిస్తే కాబోయే గ్రూప్-1 విజేతలు మీరే!**



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం మే 3 నుంచి 9వ తేదీ వరకు గ్రూప్ 1మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈపరీక్షలు డిస్క్రిప్టివ్ టైప్‌లో ఉంటాయి. గ్రూప్-1 మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్ లలో పొందుపరచి ఇవ్వాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది.

**4,496 మంది మెయిన్స్‌కి ఎంపిక...**

2023 డిసెంబర్‌లో 89 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా గతేడాది మార్చి 17వ తేదీన ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించారు. అదే ఏడాది ఏప్రిల్‌లో ఫలితాలు వెల్లడించారు. ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున 4,496 మందిని మెయిన్స్‌కి ఎంపిక చేశారు. వీరందరికీ మే నెలలో 4 నుంచీ 9 తేదీ వరకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం పరీక్ష కేంద్రాల్లో మెయిన్ పరీక్షలు నిర్వహిస్తారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్..**

- మే 3వ తేదీ... తెలుగు పేపర్ (అర్హత పరీక్ష)
- మే 4వ తేదీ... ఇంగ్లిష్ (అర్హత పరీక్ష)
- మే 5వ తేదీ.. పేపర్-1.. జనరల్ ఎస్సే
- మే 6వ తేదీ.. పేపర్-2.. భారతదేశ, ఆంధ్రప్రదేశ్ చరిత్ర,సంస్కృతి, భూగోళిక అంశాలు
- మే 7వ తేదీ... పేపర్-3.. పాలిటీ, భారత రాజ్యాంగం, పాలన, లా అండ్ ఎథిక్స్
- మే 8వ తేదీ... పేపర్-4..భారత, ఆంధ్రప్రదేశ్ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి అంశాలు
- మే 9వ తేదీ... పేపర్-5.. సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ అంశాలు.

**డీపీఆర్ఓ పోస్టులకు ధ్రువపత్రాల పరిశీలన**

ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (డీపీ ఆర్ఓ) పోస్టులకు సంబంధించిన మెరిట్ లిస్ట్ ఏపీపీఎస్సీ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన జనవరి 30న నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ వెల్లడించింది. జవనరి 30వ తేదీన ఉదయం 10:30 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అర్హులైన అభ్యర్థులు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి మెమో, చెక్ లిస్టులు, ఎటెస్టేషన్ ఫామ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇతర వివరాలకు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://psc.ap.gov.in/చూడండి.

**సింగిల్ గర్ల్ చైల్డ్ మెరిట్ స్కాలర్‌షిప్**

సీబీఎస్ఈ- సింగిల్ గర్ల్ చైల్డ్ స్కాలర్‌షిప్ 2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దరఖాస్తు చేసుకునే విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు ఏకైక కూతురై ఉండాలి. విద్యార్థిని సీబీఎస్ఈలో పదో తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలి. సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలలో 11వ తరగతి, పన్నెండో తరగతి చదువుతూ ఉండాలి. పదో తరగతి పరీక్షలో కనీసం 70 శాతం మార్కులు సాధించి ఉండాలి. విద్యార్థిని ట్యూషన్ ఫీజు నెలకు రూ.2500 కంటే మించకూడదు. ఈ అర్హతలున్న వారు ఎవరైనా ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఫిబ్రవరి 08, 2025వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://www.cbse.gov.in/చూడండి.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత సంచిక తరువాయి...)

**జవహర్ రోజ్‌గార్ యోజన (జెఆర్‌వై) :**

- స్థాపన : ఏప్రిల్ 1, 1989
- ఎన్ఆర్ఇపి (NREP) మరియు ఆర్ఎల్ఇజిపి (RLEGP) లను విలీనం చేస్తూ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ చే ప్రారంభించబడింది.
- ఈ కార్యక్రమం యొక్క అర్బన్ వెర్షన్ నెహ్రూ రోజ్‌గార్ యోజన.
- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యం.
- 80:20 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమకూర్చుతాయి.
- గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఆర్థిక అవస్థాపన, సామాజిక ఆస్తుల కల్పన ద్వారా అర్థవంతమైన ఉపాధి అవకాశాల కల్పన కోసం ఉద్దేశించబడింది.
- ఏప్రిల్ 1, 1999 నుండి పునరుద్ధరించబడి జవహర్ గ్రామ సమృద్ధి యోజన (జెజియస్‌వై) గా పిలువ బడింది.
- ఉపాధి కల్పన ద్వితీయ లక్ష్యంగా, గ్రామీణ ఆర్థిక మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమంగా రూపొందినది.

**నెహ్రూ రోజ్‌గార్ యోజన (ఎన్ఆర్‌వై) :**

- స్థాపన : 1989
- ప్రధాన లక్ష్యం : పట్టణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన

**ఎంప్లాయిమెంట్ అస్యూరెన్స్ స్కీమ్ (ఇఎయస్) :**

- స్థాపన : 1993
- ఉద్దేశం : గ్రామాల్లో 100 రోజుల ఉపాధి కల్పన
- కరువు, ఎడారి, కొండప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వబడింది.

**మెంబర్స్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ స్కీమ్ (ఎమ్‌పి లాడ్స్ ) :**

- ప్రారంభం : 1993
- పార్లమెంటరీ నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన ఉద్దేశ్యం.
- ఈ స్కీమ్ కింద సంవత్సరానికి ఒక కోటి రూపాయలు ఖర్చు చేయబడుతుంది.

**డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (డిఆర్‌డిఏ) :**

- ప్రారంభం : 1993
- డిఆర్‌డిఏ అనగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ
- జిల్లా పరిషత్ ఛైర్మన్ డిఆర్‌డిఏ ఛైర్మన్‌గా ఉంటాడు.
- 90:10 నిధులు పొందే ఈశాన్య రాష్ట్రాలు మినహా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తి ప్రాతిపదికన ఈ పథకానికి నిధులను సమకూరుస్తాయి.
- కేంద్రపాలిత ప్రాంతాలకు 100% నిధులను కేంద్ర ప్రభుత్వమే అందిస్తుంది.
- పేదరిక నిరోధక కార్యక్రమాల నిర్వహణ మరియు నిధులు సమర్థవంతంగా వినియోగించుకోవటంలో డిఆర్‌డిఏ బాధ్యత వహిస్తుంది.
- బిపిఎల్ జనాభా గణనను కూడా పర్యవేక్షిస్తుంది.

**మహిళా సమృద్ధి యోజన (ఎమ్ఎస్‌వై) :**

- స్థాపన : అక్టోబరు 2, 1993.
- సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ & డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించారు.
- ఈ పథకం క్రింద ప్రభుత్వం నేరుగా లేదా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తలకు మైక్రోఫైనాన్స్ అందిస్తుంది.
- గ్రామీణ ప్రాంతాలు మరియు అణగారిన వర్గాలలోని షెడ్యూల్డ్ కులం లేదా షెడ్యూల్డ్ తెగ లేదా ఏదైనా మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలను వ్యవస్థాపక విధానాన్ని అనుసరించేలా ప్రోత్సహించడం ఈ పథకం ఉద్దేశ్యం.
- ఇది మహిళల కోసం ఏర్పాటు చేయబడిన మైక్రోఫైనాన్స్ పథకం. దీనిలో వడ్డీ రాయితీ ఇవ్వబడుతుంది.

**ప్రైమ్ మినిస్టర్ రోజ్‌గార్ యోజన (పిఎమ్ఆర్‌వై) :**

- ప్రారంభం : 1993
- విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పన.
- పిఎమ్ఆర్‌వై ని 2008లో గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం (ఆర్ఇజిపి) లో విలీనం చేయబడింది.
- గ్రామీణ ప్రాంతాలు మరియు చిన్న పట్టణాలలో విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.
- చిన్న వ్యాపారాలు, పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవటంలో నిరుద్యోగులకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది.

**స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన (యస్‌జెయస్ఆర్‌వై) :**

- ఈ పథకం 1 ఏప్రిల్, 1997 నుండి అమల్లోకి వచ్చింది.
- పట్టణ నిరుద్యోగులు మరియు పేదలకు లాభదాయకమైన స్వయం ఉపాధి మరియు వేతన ఉపాధిని అందించడానికి కృషి చేస్తోంది.
- 75:25 నిష్పత్తిలో కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య వ్యయ-భాగస్వామ్య ప్రాతిపదికన అమలు చేయబడుతోంది.
- నెహ్రూ రోజ్‌గార్ యోజన (ఎన్ఆర్‌వై), అర్బన్ బేసిక్ సర్వీసెస్ ఫర్ ద పూర్ (యుబియస్‌పి), మరియు ప్రైమ్ మినిస్టర్స్ ఇంటిగ్రేటెడ్ అర్బన్ పావర్టీ ఇరాడికేషన్ ప్రోగ్రామ్ (పిఎమ్ఐయుపిఇపి)లను విలీనం చేయడం ద్వారా ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు.
- యస్‌జెయస్ఆర్‌వై స్థానంలో దీనదయాల్ అంత్యోదయ యోజన – జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ ను సెప్టెంబరు 23, 2013న ప్రారంభించారు.

**స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (యస్‌జియస్‌వై) :**

- ఈ పథకం ఏప్రిల్ –, 1999 నుండి అమల్లోకి వచ్చింది.
- ఇతర ఆరు సారూప్య పథకాలను కలిపి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- భర్తీ చేయబడిన ఇతర ఆరు పథకాలు కింది విధంగా ఉన్నాయి. అవి
  1. సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం
  2. స్వయం ఉపాధి కోసం గ్రామీణ యువతకు శిక్షణ
  3. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరియు పిల్లల అభివృద్ధి
  4. గ్రామీణ కళాకారులు కోసం మెరుగైన టూల్‌కిట్‌ల సరఫరా
  5. గంగా కళ్యాణ్ యోజన
  6. మిలియన్ బావుల పథకం
- యస్‌జియస్‌వై అనేది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో అమలు చేస్తున్న పథకం.
- వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులచే అమలు చేయబడుతోంది.
- ఈ సంస్థలతో పాటు ప్రభుత్వేతర సంస్థలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు అలాగే స్థానిక పంచాయితీ రాజ్ సంస్థలు వంటి అనేక సంస్థలు కూడా పాల్గొంటాయి.
- స్థిరమైన జీవనోపాధిని మెరుగుపరచటం, సామాజిక ఆర్థిక సాధికారతను బలోపేతం చేయటం పై దృష్టిని సారిస్తుంది.
- గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి మరియు స్థిరమైన ఆదాయ – ఉత్పత్తి కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన కార్యక్రమం.

**ప్రధానమంత్రి గ్రామోదయ యోజన (పిఎమ్‌జివై) :**

- భారత ప్రభుత్వం పిఎమ్‌జివైని 2000 సంవత్సరంలో ప్రారంభించింది.



- ఐదు కీలక అంశాలలో గ్రామాభివృద్ధిపై దృష్టి సారించేందుకు ఈ పథకం ప్రారంభించబడింది. ఈ ఐదు అంశాలు క్రింది విధంగా ఉన్నాయి. అవి 1) ప్రాథమిక విద్య, 2) ప్రాథమిక ఆరోగ్యం, 3) గృహ నిర్మాణం, 4) గ్రామీణ రహదారులు మరియు 5) తాగునీరు.
- గ్రామస్థాయిలో స్థిరమైన మానవాభివృద్ధిని సాధించడం పిఎమ్‌జివై యొక్క ప్రాథమిక లక్ష్యం.
- ఈ పథకం కింద కొత్త పాఠశాలల ఏర్పాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం వనరులను సమకూర్చుతుంది.
- గ్రామీణ ప్రజలకు సురక్షితమైన మరియు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం వనరులను అందిస్తుంది.
- 2001-02 లో గ్రామీణ విద్యుదీకరణను ఒక అంశంగా జోడించారు.

**ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పిఎమ్‌జియస్‌వై) :**

- ఈ కార్యక్రమాన్ని భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 2000 సంవత్సరంలో ప్రారంభించారు.
- అనుసంధానం లేని గ్రామాలకు అన్ని వాతావరణాల్లోనూ రోడ్డు కనెక్టివిటీని అందించే కార్యక్రమం.
- మైదాన ప్రాంతాలలో 500 కంటే ఎక్కువ జనాభా మరియు కొండలు ఇతర కష్టతరమైన ప్రాంతాలలో 250 కంటే ఎక్కువ జనాభా ఉన్న నివాసాలకు కనెక్టివిటీని అందించడం ఈ పథకం లక్ష్యం.
- ఈ పథకం దశల వారీగా విస్తరించబడింది. పిఎమ్‌జియస్‌వై-2, 2013లో, పిఎమ్‌జియస్‌వై-3 2019లో ప్రారంభించబడింది.

**ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పిఎమ్ఎజివై) :**

- ఈ పథకం 2009-10లో పైలెట్ ప్రాతిపదికన ప్రారంభించబడింది.
- షెడ్యూల్డ్ కులాల జనాభా 50% కంటే ఎక్కువ ఉన్న గ్రామాల సమగ్ర అభివృద్ధి ఈ పథకం లక్ష్యం.

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎమ్ఎవై) :**

- గ్రామీణ మరియు పట్టణ పేదల గృహ అవసరాలను తీర్చటానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ జూన్ 25, 2015లో ఈ పథకాన్ని ప్రారంభించారు.
- మార్చి 31, 2022 నాటికి 2 కోట్ల సరసమైన గృహాలను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
- ఈ పథకం రెండు విధాలుగా ఉంటుంది. అవి 1) పట్టణ పేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) – పిఎమ్ఎవై-యు, (2) గ్రామీణ పేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన – రూరల్ (పిఎమ్ఎవై-ఆర్)

**అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) :**

- ఈ పథకం 2000లో ప్రారంభమైనది.
- ప్రజలకు ఆహార భద్రత కల్పించి, ఆకలిని అంతం చేయడం ఈ పథకం ఉద్దేశ్యం.
- అప్పటి కేంద్ర ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ శ్రీ విష్ణు అభివృద్ధి చేసారు.
- ఈ పథకం క్రింద అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రతినెలా 35 కేజీల బియ్యం అందుతాయి.
- ఈ పథకం ద్వారా గోధుమలు కిలోకు రూ. 3, బియ్యం కిలోకు రూ. 2కి అందించబడతాయి.

**సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (యస్‌జిఆర్‌వై) :**

- ప్రారంభం : సెప్టెంబర్ 25, 2001
- ఉపాధి హామీ పథకం మరియు జవహర్ గ్రామ సమృద్ధి యోజనను విలీనం చేయడం ద్వారా ఈ పథకం సృష్టించబడినది.

**లక్ష్యాలు :**

- గ్రామీణ ప్రాంతాల్లో అదనపు వేతన ఉపాధిని కల్పించడం.
- ఆహార భద్రత కల్పించడం
- గ్రామాల్లో మౌలిక సదుపాయాలను సృష్టించడం.

ఈ పథకం క్రింద సమూహాలకు వేతన ఉపాధి కోసం ప్రాధాన్యత ఇస్తుంది.

1. వ్యవసాయ కూలీలు
2. సన్నకారు రైతులు మరియు స్త్రీలు
3. షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల సభ్యులు
4. వికలాంగ పిల్లల తల్లిదండ్రులు.

**నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం :**

- ప్రారంభం : 14, నవంబరు, 2004
- అనుబంధ వేతన ఉపాధిని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చే ప్రారంభించబడినది.
- ఈ పథకం మొదట్లో 150 వెనుకబడిన జిల్లాల్లో ప్రారంభించబడి, తర్వాత 200 జిల్లాలకు విస్తరించబడినది.
- గ్రామీణ పేద ప్రజలకు ఆహారం మరియు నగదు అందించే ఆర్థిక కార్యక్రమం.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.




# రైల్వేలో 32,438 ఉద్యోగాల భర్తీ

**భారతీయ రైల్వే శాఖ 32,438 గ్రూప్ డీ ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ ప్రకటించింది. రైల్వే శాఖ లో ఉద్యోగం కోసం సన్నద్ధమవుతున్న అభ్యరులకు ఇదో సువర్ణావకాశం. తెలుగు మాధ్యమంలో కూడా పరీక్ష ఉండటం మరో అనుకూలాంశం. టెన్త్/ ఐటీఐ విద్యార్హతతో ఆకర్షణీయమైన వేతనంతో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం సొంతమయ్యే ఈ నోటిఫికేషన్ వివరాలు తెలుసుకుందాం....**

రైల్వే శాఖలోని 32,438 లెవెల్-1 గ్రూప్ డీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ జనవరి 23 నుంచి ప్రారంభమైంది. టెన్త్/ ఐటీఐ విద్యార్హతతో గ్రూప్- డీ లెవెల్ -1 కేటగిరీలో మొత్తం 32,438 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు జనవరి 23 నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు - విద్యార్హతలు :**

**విద్యార్హతలు:**

- 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ఐటీఐ లేదా తత్సమాన విద్యార్హత లేదా NCVT జారీ చేసిన నేషనల్ అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

**భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు:**

- సిగ్నల్ అండ్ టెలీకమ్యూనికేషన్ (ఎస్ అండ్ టీ), మెకానికల్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ట్రాఫిక్ తదితర విభాగాల్లో అసిస్టెంట్ (ఎస్ అండ్ టీ), వర్క్‌షాప్ అసిస్టెంట్, అసిస్టెంట్ లోకోషెడ్ (డీజిల్/ఎలక్ట్రికల్) పాయింట్స్‌మన్, అసిస్టెంట్ ఆపరేషన్స్ (ఎలక్ట్రికల్), అసిస్టెంట్ ట్రాక్ మెషిన్, ట్రాక్ మెయింటెయినర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**ముఖ్యమైన సమాచారం :**

**వయో పరిమితి:**

- 2025 జనవరి 1 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 36 ఏళ్ల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం. ఎస్సీ/ ఎస్సీ/ ఓబీసీ/ పీహెచ్/ఎక్స్ సర్వీస్‌మెన్ కేటగిరీల అభ్యర్థులకు గరిష్ట వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.

**ప్రారంభ వేతనం:**

- నెలకు రూ.18,000 మూల వేతనం ఉంటుంది. మొత్తం వేతనం అలవెన్సులతో కలిపి సుమారు రూ.25,000 వరకు ఉంటుంది.

**ఎంపిక విధానం:**

- కంప్యూటర్ ఆధారిత పరీక్ష (CBT), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (PET), డాక్యుమెంట్ వెరిఫికేషన్ , మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు ఫీజు:**

- జనరల్ కేటగిరీ అభ్యర్థులకు రూ.500.. దివ్యాంగులు/ మహిళలు, ట్రాన్స్‌జెండర్లు/ ఎక్స్‌సర్వీస్ మెన్/ ఎస్సీ/ ఎస్టీ/ మైనార్టీ వర్గాలు/ ఈబీసీలు రూ.250 చెల్లించాలి. పరీక్షకు హాజరయ్యాక జనరల్ కేటగిరీ అభ్యర్థులకు రూ.400, మిగతా వారికి రూ.250 రిఫండ్ చేస్తారు.

**దరఖాస్తులకు చివరితేది:**

- ఫిబ్రవరి 22, 2025. దరఖాస్తుల్లో ఏదైనా మార్పులు చేయాలనుకుంటే ఫిబ్రవరి 25 నుంచి మార్చి 6వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు అవకాశం కల్పించారు. దీని కోసం రూ.250 (నాన్ రిఫండబుల్) చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 6వ తేదీ తర్వాత దరఖాస్తుల్లో మార్పులకు అవకాశం ఉండదు. అభ్యర్థులు ఏదేని ఒక ఆర్‌ఆర్‌బీకి మాత్రమే దరఖాస్తు చేయాలి.



**పరీక్ష విధానం:**

- ఆర్‌ఆర్‌బీ గ్రూప్ డీ 2025 కంప్యూటర్ ఆధారిత పరీక్ష. 90 నిమిషాల పాటు జరిగే ఈ పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఉంటాయి. జనరల్ సైన్స్ నుంచి 25 ప్రశ్నలు, మ్యాథమెటిక్స్ నుంచి 25 ప్రశ్నలు, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 30 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ అండ్ కరెంట్ అఫైర్స్ నుంచి 20 ప్రశ్నలు ఉంటాయి. నెగిటివ్ మార్కింగ్ విధానం అమల్లో ఉంది. తప్పు సమాధానం గుర్తిస్తే 1/3 మార్కుల కోత విధిస్తారు.

**సూచనలు :**

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది అయిన ది. 22.02.2025 నాటికి అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు కలిగి ఉండాలి.
- అభ్యర్థులు దరఖాస్తు నందు తమ సొంత మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ ఐడీలను మాత్రమే పొందుపరచాలి. అపుడు మాత్రమే ఆర్‌ఆర్‌బిలు ఎప్పటికప్పుడు పంపే తాజా సమాచారం అందుకునే వీలు ఉంటుంది.
- అభ్యర్థులు తాము దరఖాస్తు చేసే పోస్టుకు మెడికల్‌గా ఫిట్‌గా ఉన్నారా? లేదా? అనేది చూసుకొని మాత్రమే దరఖాస్తు చేయాలి.
- అభ్యర్థులు సాధ్యమైనంత ముందుగా దరఖాస్తు చేయాలి.
- పిఇటి కొరకు మొత్తం ఖాళీల ఆధారంగా ఆర్‌ఆర్‌సి ఆధారంగా విభాగాల వారీగా మొత్తం ఖాళీలకు 3 రెట్లు మంది ఎంపిక చేస్తారు. మెడికల్ టెస్ట్, డాక్యు మెంట్‌ల పరిశీలన కోసం 1:1 నిష్పత్తి ఆధారంగా అభ్యర్థులను పిలుస్తారు.
- రాత పరీక్షలో నెగిటివ్ మార్కులున్నాయి. తప్పు సమాధానాలకు 1/3 వంతు మార్కులు తగ్గిస్తారు.
- సిలబస్ ఆధారంగా ప్రామాణిక పుస్తకాలను ఎంపిక చేసుకుని ప్రిపరేషన్ చేయాలి. ప్రామాణిక ప్రశ్నాపత్రాల ఆధానంగా ఎప్పటికప్పుడు ప్రిపరేషన్ మెరుగు పరుచుకోవాలి.

**ఆన్‌లైన్ దరఖాస్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

- అభ్యర్థులు ఆర్‌ఆర్‌బి అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలి.
- ముందుగా తమ వివరాలలో అకౌంట్‌ను క్రియేట్ చేయాలి. గతంలో అకౌంట్ ఉంటే నేరుగా దరఖాస్తు చేయవచ్చు.
- అభ్యర్థులు ఫోటో, సంతకం నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.
- అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు, పుట్టినతేది వివరాలు పదవ తరగతి మార్కుల మెమోలో ఉన్నట్లు మాత్రమే రాయాలి.
- అభ్యర్థులు తమ పోస్టుల ప్రాధాన్యతా క్రమాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి.

**ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు**

- సంవత్సరానికి కుటుంబ వార్షిక ఆదాయం 8 లక్షల రూపాయల లోపు గలవారు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోటాలో రిజర్వేషన్లు పొందవచ్చు. వీరు తమ ప్రాంతంలో తహసీల్దార్‌చే ధృవీకరణ పత్రాన్ని తీసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

**ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్**

- పురుష అభ్యర్థులు 35 కిలోల బస్తాను 100 మీటర్ల దూరం 2 నిమిషాలలో పూర్తి చేయాలి. 1000 మీటర్ల పరుగును 4 నిమిషాల 15 సెకన్లలోపు ఒకే ప్రయత్నంలో పూర్తి చేయాలి.
- మహిళలు 20 కిలోల బస్తాను 100 మీటర్ల దూరం 2 నిమిషాలలో పూర్తి చేయాలి. 1000 మీటర్ల పరుగును 5 నమిషాల 40 సెకన్లలోపు పూర్తి చేయాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు సంబంధించి ఏదైనా సమాచారం కావాలంటే హెల్ప్‌లైన్ నెంబరును 0172-565-3333, 9592001188, ఇ-మెయిల్ www.rrbsecunderabad.gov.inను సంప్రదించాలి. (10:00 AM to 5:00 PM )
  Email: rrb.help@csc.gov.in
  Phone: 0172-565-3333 , 9592001188
  హెల్ప్‌లైన్ నెంబరు, ఇ-మెయిల్
- Secunderabad ( SCR)
  www.rrbsecunderabad.gov.in
  Phone: 040 – 27821663
- Chennai (SR)
  www.rrbchennai.gov.in
  Phone: 044 – 28275323
- Bangalore (SWR)
  www.rrbbnc.gov.in
  Phone: 080 – 23330378
  080 -- 23334147

CENTRALISED EMPLOYMENT NOTIFICATION (CEN) NO. 08/2024 23

**Syllabus:**

The Questions will be of objective type with multiple choices and are likely to include questions pertaining to:

**a. Mathematics Number system,**
BODMAS, Decimals, Fractions, LCM, HCF, Ratio and Proportion, Percentages, Mensuration, Time and Work, Time and Distance, Simple and Compound Interest,
Profit and Loss, Algebra, Geometry and Trigonometry, Elementary Statistics, Square root, Age Calculations, Calendar & Clock, Pipes & Cistern etc.

**b. General Intelligence and reasoning**
Analogies, Alphabetical and Number Series, Coding and Decoding, Mathematical operations, Relationships, Syllogism, Jumbling, Venn Diagram, Data Interpretation and Sufficiency,
Conclusions and Decision making, Similarities and Differences, Analytical Reasoning,
Classification, Directions, Statement – Arguments and Assumptions etc.

**c. General Science**
The syllabus under this shall cover Physics, Chemistry and Life Sciences of 10th standard level (CBSE).

**d. General Awareness**
General Awareness on current affairs in Science & Technology, Sports, Culture, Personalities, Economics, Politics and any other subject of importance.

**వివిధ విభాగాలలో పోస్టుల వివరాలు:**

సిగ్నల్ అండ్ టెలీకమ్యూనికేషన్ (ఎస్ అండ్ టీ), మెకానికల్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ట్రాఫిక్ తదితర విభాగాల్లో ఈక్రింది పోస్టులున్నాయి.

- అసిస్టెంట్ (ఎస్ అండ్ టీ)-2012
- అసిస్టెంట్ లోకోషెడ్ (డీజిల్)-420
- అసిస్టెంట్ లోకోషెడ్ (ఎలక్ట్రికల్)-950
- పాయింట్స్‌మన్(బి)- 5058
- అసిస్టెంట్ ఆపరేషన్స్ (ఎలక్ట్రికల్)-744
- అసిస్టెంట్ ట్రాక్ మెషిన్ -799
- అసిస్టెంట్ (బ్రిడ్జ్) 301
- అసిస్టెంట్ (పీవే)-257
- అసిస్టెంట్ (టి.డి ఎలక్ట్రికల్)-1381
- అసిస్టెంట్ (టి.ఎల్ ఎసి వర్క్‌షాప్-624
- వర్క్‌షాప్ అసిస్టెంట్ (మెషిన్)-3077
- ట్రాక్ మెయింటెయినర్-13187
- మొత్తం 32438 ఖాళీలున్నాయి.

➢ **దరఖాస్తుల ప్రారంభం:** జనవరి 23,2025
➢ **దరఖాస్తులకు చివరితేది:** ఫిబ్రవరి 22, 2025.
➢ **పరీక్ష తేదీ జూన్:** 2025 (అంచనా)

**దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో...**

**పోస్టుల వివరాలు:**

- అసిస్టెంట్ (ఎస్ అండ్ టీ)-124,
- అసిస్టెంట్ లోకోషెడ్ (డీజిల్)-26,
- అసిస్టెంట్ (వర్క్‌షాప్)-96,
- అసిస్టెంట్ (క్యారేజ్ & వాగన్ )106,
- అసిస్టెంట్ లోకోషెడ్ (ఎలక్ట్రికల్)-54,
- అసిస్టెంట్ ఆపరేషన్స్ (ఎలక్ట్రికల్)-720,
- అసిస్టెంట్ (పీవే)-76,
- అసిస్టెంట్ (టి.ఎల్ ఎసి వర్క్‌షాప్)-28
- అసిస్టెంట్ (టి.ఎల్ ఎసి)-61
- అసిస్టెంట్ ట్రాక్ మెషిన్ -86
- అసిస్టెంట్ (టిఆర్‌డి) -66
- పాయింట్స్‌మన్(బి)- 209
- ట్రాక్ మెయింటెయినర్-691
- మొత్తం 1642 ఖాళీలున్నాయి. వీటిలో జనరల్ 710, యస్‌సి-235, యస్‌టి-144, ఓబిసి-415, ఇడబ్లుఎస్-136 ఉన్నాయి. మాజీ సైనికోద్యోగులకు ప్రత్యేకంగా 327ఖాళీలు కేటాయించారు.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




### జీవప్రక్రియలు (లైఫ్ ప్రాసెస్)

### మొక్కలలో పోషణ (న్యూట్రిషన్ ఇన్ ప్లాంట్స్)

- పిండిపదార్థాలు, మాంసకృతులు, కొవ్వులు, విటమిన్లు మరియు ఖనిజ లవణాలు ఆహారంలోని అంశాలు.
- మన శరీరానికి అవసరమైన వీటిని **పోషకాలు** అని పిలుస్తారు.
- జంతువులు మరియు మానవులు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని మొక్కలపై ఆధారపడతాయి.

**మొక్కలలో పోషణా విధానం :**

- మొక్కలు మాత్రమే నీరు, కార్బన్ డై ఆక్సైడ్ మరియు ఖనిజ లవణాలు ఉపయోగించుకొని తమ ఆహారాన్ని తామే స్వయంగా తయారు చేసుకునే జీవులు.
- పోషణ అనేది ఒక జీవి ఆహారాన్ని తీసుకునే మరియు శరీరంలో దానిని వినియోగించుకునే విధానం.
- పోషకాలు శరీరంలో వివిధ జీవక్రియలు నిర్వహించడానికి అవసరమైన శక్తిని ఇస్తాయి.
- జీవులు సరళ పదార్థాల నుండి తమ ఆహారాన్ని తామే స్వయంగా తయారుచేసుకునే విధానాన్ని స్వయంపోషణ అంటారు.

(Auto=Self:Trophos : Nourishment)

- మొక్కలను స్వయంపోషకాలు అని అంటారు. జంతువులను పరపోషకాలు అని అంటారు.


(Hetros = Others)

**కణాలు :**

- సజీవుల యొక్క దేహం కణాలు అనే చిన్నచిన్న ప్రమాణాలతో తయారుచేయబడతాయి.
- కణం 'కణత్వచం' అని పిలువబడే పలుచని వెలుపలి పొరతో ఆవరించబడి ఉంటుంది.
- చాలా కణములు విభిన్నంగా ఉంటాయి. మధ్యభాగములో స్పష్టమైన గుండ్రటి కేంద్రకం అనే నిర్మాణాన్ని కలిగి ఉంటాయి.
- కేంద్రకం, కణద్రవ్యం అని పిలువబడే జెల్లీ వంటి పదార్థంచే ఆవరించబడి ఉంటుంది.

**కిరణజన్య సంయోగక్రియ :**

- పత్రాలు మొక్కల ఆహార కర్మాగారాలు.
- నేలలో ఉన్న నీరు, ఖనిజ లవణాలు వేర్ల ద్వారా పీల్చుకోబడి పత్రాలకు రవాణా చేయబడుతుంది.
- ఉపరితలంపై గల సూక్ష్మరంధ్రాల ద్వారా గాలిలోని కార్బన్ డై ఆక్సైడ్ లోపలికి తీసుకోబడుతుంది.
- అలాంటి రంధ్రాలను పత్ర రంధ్రాలు అంటారు.
- వేరు, కాండం, కొమ్మలు మరియు పత్రాల ద్వారా సాగిపోయే గొట్టాల వంటి నాళాల ద్వారా నీరు మరియు ఖనిజ లవణాలు పత్రాలకు రవాణా అవుతాయి.
- ఇవి పోషకాలను పత్రాలకు చేరవేయటం కొరకు నిరంతర మార్గాన్ని లేదా దారిని ఏర్పరుస్తాయి.
- పత్రాలు 'పత్రహరితం' అనే ఆకుపచ్చని వర్ణ ద్రవ్యాన్ని కలిగి ఉంటాయి.
- పత్రహరితం సౌరశక్తిని గ్రహించడంలో సహాయపడుతుంది.
- ఈ శక్తి కార్బన్ డై ఆక్సైడ్ మరియు నీటినుండి ఆహారాన్ని తయారుచేయడంలో ఉపయోగపడుతుంది.
- సూర్యకాంతి సమక్షంలో ఆహార పదార్థాల తయారీ జరగడం వలన ఇది కిరణజన్యసంయోగక్రియ అని




పిలువబడుతుంది.

- కిరణజన్య సంయోగక్రియ జరగటానికి పత్రహరితం, నీరు, సూర్యరశ్మి, కార్బన్ డై ఆక్సైడ్ అవసరం.
- భూమిపై గల సమస్త జీవరాశులకు అంతిమశక్తి వనరు సూర్యుడు.
- ఆక్సిజన్ వాయువు కూడా ఈ కిరణజన్య సంయోగక్రియ జరిగేటప్పుడు ఉత్పత్తి అవుతుంది.
- కిరణజన్య సంయోగక్రియ లేకపోతే భూమిపై జీవుల మనుగడ అసాధ్యం.
- కిరణజన్య సంయోగక్రియ జరిగేటప్పుడు పత్రహరితం కలిగిన పత్రాలలోని కణాలు, సూర్యరశ్మి సమక్షంలో పిండి పదార్థాన్ని తయారుచేయడానికి కార్బన్ డై ఆక్సైడ్ మరియు నీటిని ఉపయోగించుకుంటాయి.
- ఈ ప్రక్రియను ఈ క్రింది సమీకరణం ద్వారా సూచించవచ్చు.

$CO_2$+Water Carbohydrate + Oxygen

$$6CO_2 + 12H_2O \xrightarrow[\text{Chlorofil}]{\text{Light}} C_6H_{12}O_6 +$$

$$6H_2O+6CO_2$$

- ఈ ప్రక్రియ జరిగేటప్పుడు ఆక్సిజన్ వాయువు విడుదల అవుతుంది.
- పత్రాలలో పిండిపదార్థం ఉనికి కిరణజన్య సంయోగక్రియ జరగడాన్ని నిర్ధారిస్తుంది. పిండి పదార్థం అనేది కూడా ఒక కార్బోహైడ్రేట్.
- పత్రాలతో పాటు మొక్కలలోని ఇతర ఆకుపచ్చని భాగాలలో కిరణజన్య సంయోగక్రియ జరుగును.
- ఆకుపచ్చని కాండాలు, ఆకుపచ్చని కొమ్మలు, ఎడారి మొక్కలు భాష్పోత్సేకం ద్వారా జరిగే నీటి నష్టాన్ని నివారించడం కోసం పొలుసులు లేదా ముళ్ళు వంటి ఆకులను కలిగి ఉంటాయి.
- ఇలాంటి మొక్కలు కిరణజన్య సంయోగక్రియను నిర్వహించి ఆకుపచ్చని కాండాలను కలిగి ఉంటాయి.
- శైవలాలు అనబడే జీవుల పెరుగుదల వల్ల నీటి నిలువ ఉన్న వనరులలో జిగటుగా ఉన్న ఆకుపచ్చని ప్రాంతాలు ఏర్పడతాయి.
- ఈ శైవలాలు ఆకుపచ్చని రంగుని కలిగించే పత్రహరితాన్ని కలిగి ఉండటం వలన మనకు ఇవి ఆకుపచ్చ రంగులో కనిపిస్తాయి.
- ఈ శైవలాలు కూడా కిరణజన్య సంయోగక్రియ ద్వారా తమ ఆహారాన్ని తామే తయారు చేసుకుంటాయి.

**1.కాంతి చర్యలు / కాంతి రసాయన చర్య / కాంతి ఆధారిత చర్య :**

Light Dependent Reactions/ Photochemical Reactions

1. కాంతి దశ అంత్య ఉత్పన్నాలు : $O_2$, ATP, NADPH

   $O_2$----> Oxygen

   ATP ----> Adenosine Tri Phosphate

   NADPH ---->

2. కాంతి సమక్షంలో జరుగుతాయి.
3. హరితరేణువుల యొక్క గ్రానాలో జరుగుతాయి.
4. కాంతిచర్యల్లో మూడు సోపానాలు ఉంటాయి.

**మొదటి సోపానం : (స్టెప్-1)**

- క్లోరోఫిల్‌ను కాంతి శక్తికి బహిర్గతం చేసినపుడు ఫోటాన్‌లను (కాంతి కిరణంలో ఉండే శక్తి) శోషించి క్రియావంతం అవుతుంది.

**రెండప సోపానం (స్టెప్-2) :**

- నీటి అణువు హైడ్రోజన్ అయాన్ ($H^+$), హైడ్రాక్సీ అయాన్ ($OH^-$) అయాన్లుగా విచ్ఛిన్నం జరుగుతుంది. దీనికి కాంతి శక్తి వినియోగించబడుతుంది.

$$H_2O \text{ ----> } H^+ + OH^-$$

1. ఈ చర్యకు నీటి కాంతి విశ్లేషణ అంటారు.
2. అనగా కాంతి ద్వారా నీరు విచ్ఛిన్నం చెందిందని అర్థం.
3. దీనిని రాబర్ట్ హిల్ నిరూపించాడు. కావున ఈ చర్యకు 'హిల్‌చర్య' అని కూడా అంటారు.

**మూడవ సోపానం :**

- అత్యంత క్రియాశీలమైన నీటి అయాన్లు రెండు మార్గాల్లో తొందరగా మార్పు చెందుతాయి.
- ($OH^-$) అయాన్లు ఒకదాని వెంట ఒకటి జరిగే అనేక చర్యల పరంపరల ద్వారా నీరు $H_2O$, $O_2$ (ఆక్సిజన్) ఉత్పత్తి చేస్తాయి.
- నీరు మొక్క లోపల వినియోగించబడుతుంది.
- $H^+$ అయాన్లు నిష్కాంతి చర్యలో క్రమానుగత చర్యల పరంపరలకు లోనవుతుంది.
- కాంతి చర్యలో ATP & NADPH అంత్య పదార్థాలుగా ఏర్పడును.
- దీనిని గ్రాహ్యక శక్తి అంటారు.



D.SaiSree Reddy
Faculty


# 'పద్మ' పురస్కారాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచిన వ్యక్తులకు ప్రభుత్వం 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. దేశ రెండోఅత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారానికి ఏడుగురు, మూడో అత్యున్నత పురస్కారమైన పద్మభూషణ్‌కు 19 మంది ఎంపికయ్యారు. పద్మశ్రీ అవార్డు మందికి లభించాయి. తెలంగాణ నుంచి ఇద్దరికి, ఏపీ నుంచి ఐదుగురికి పద్మ పురస్కారాలు లభించాయి.

ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, ఏఐజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డికి తెలంగాణ నుంచి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రముఖ నటుడు బాలకృష్ణకు కళల రంగంలో పద్మభూషణ్ ప్రకటించారు. కళల రంగంలో మాడుగుల నాగఫణి శర్మ, మిర్యాల అప్పారావు (మరణానంతరం), సాహితీ రంగంలో వద్దిరాజు రాఘవేంద్రాచార్య పంచముఖి, కేఎల్ కృష్ణకు పురస్కారాలు ప్రకటించారు. ప్రజావ్యవహారాల రంగంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ లభించింది.

**పద్మ విభూషణ్ పొందిన ప్రముఖులు**

దువ్వూరు నాగేశ్వర్‌రెడ్డి(వైద్యం), తెలంగాణ, జస్టిస్ (రిటైర్డ్) జగదీశ్ సింగ్ ఖేహర్(రాజకీయ), చండీగఢ్, కుముదినీ రజనీకాంత్ లఖియా(కళలు), గుజరాత్, లక్ష్మీనారాయణ సుబ్రమణియం(కళలు), కర్ణాటక, ఎంటీ



వాసుదేవన్ నాయర్(మరణానంతరం)(సాహిత్యం-విద్య), కేరళ, ఒసాము సుజుకీ(మరణానంతరం) (వాణిజ్యం, పరిశ్రమలు),జపాన్, శారదా సిన్హా(మరణానంతరం) (కళలు), బీహార్.

**పద్మభూషణ్ పురస్కారాలు......**

ఏ. సూర్యప్రకాశ్(సాహిత్యం,విద్య-జర్నలిజం), కర్ణాటక, అనంతనాగ్ (కళలు), కర్ణాటక, వివేక్ దేబ్రాయ్ (మరణానంతరం)(సాహిత్యం, విద్య), ఎన్‌సీటీ ఢిల్లీ, జతిన్ గోస్వామి(కళలు), అస్సాం, జోస్ చాకో పెరియ ప్పురం (వైద్యం), కేరళ, కైలాష్ నాథ్ దీక్షిత్(పురావస్తు), ఎన్‌సీటీ ఢిల్లీ, మనోహర్ జోషి (మరణానంతరం) (ప్రజా వ్యవహారాలు), మహారాష్ట్ర, నల్లి కుప్పుస్వామి చెట్టి (వాణిజ్యం, పరిశ్రమలు) తమిళనాడు, నందమూరి బాలకృష్ణ(కళలు), ఏపీబీ శ్రీజేష్(క్రీడలు), కేరళ, పంకజ్ పటేల్(వాణిజ్యం), గుజరాత్, పంకజ్‌ఉదాస్(కళలు), (మరణానంతరం), మహారాష్ట్ర, రాంబహదూర్ రాయ్ (సాహిత్యం, విద్య-జర్నలిజం), ఉత్తర్‌ప్రదేశ్, సాధ్విరితంభర (సామాజిక సేవ), ఉత్తర్‌ప్రదేశ్, అజిత్ కుమార్(కళలు), తమిళనాడు, శేఖర్‌కపూర్(కళలు), మహారాష్ట్ర, శోభన(కళలు), తమిళనాడు, సుశీల్‌కుమార్ మోదీ (మరణానంతరం), (రాజకీయ), బీహార్, వినోద్ ధామ్((సైన్స్, టెక్నాలజీ), అమెరికా.

**'పద్మశ్రీ' అవార్డులు.............**

పద్మశ్రీ అవార్డులు లభించిన వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఇప్పటి వరకు బయటి ప్రపంచానికి పెద్దగా తెలియని వారు ఎందరో ఉన్నారు. వారిలో గోవా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న లిబియా లోబో సర్దేశాయ్, పురుషాధిక్యత ఉన్న ధక్ వాద్యంపై 150 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిన గోకుల్ చంద్ర దాస్(57) లాంటి వారు ఉన్నారు.

**పద్మశ్రీ అవార్డులు**

- జోనస్ మాశెట్టి (వేదాంత గురు) బ్రెజిల్
- హర్వీందర్సింగ్ (పారాలింపియన్ గోల్డ్ మెడల్ విన్నర్) హర్యానా
- భీమ్ సింగ్ భవేష్ (సోషల్ వర్క్) బీహార్
- పి. దక్షిణా మూర్తి (డోలు విధ్వాంసుడు) పుదుచ్చేరి
- ఎల్. హంగ్ థింగ్ (వ్యవసాయం-పండ్లు) నాగాలాండ్
- బేరు సింగ్ చౌహాన్ (జానపద గాయకుడు) మధ్యప్రదేశ్
- షేఖ్ ఎ.జె. అల్ సబాహ్ (యోగా) కువైట్
- నరేన్ గురుంగ్ (జానపద గాయకుడు) నేపాల్.
- హరిమన్ శర్మ (యాపిల్ సాగుదారు) హిమాచల్ ప్రదేశ్
- జుమ్దే యోమ్ మ్ గామ్లిన్ (సామాజిక కార్యకర్త)- అరుణాచల్ ప్రదేశ్
- విలాస్ దాంగ్రే (హోమియోపతి వైద్యుడు) మహారాష్ట్ర
- వెంకప్ప అంబానీ సుగటేకర్ (జానపద గాయకుడు) కర్ణాటక
- నిర్మలా దేవి (చేతి వృత్తులు) బీహార్
- జోయ్నచరణ్ బతారీ (థింసా కళాకారుడు)- అస్సాం
- సురేశ్ సోనీ (సోషల్ వర్క్- పేదల వైద్యుడు) గుజరాత్
- రాధా బహిన్ భట్ (సామాజిక కార్యకర్త) ఉత్తరాఖండ్
- పాండి రామ్ మాండవి (కళాకారుడు) చత్తీస్‌గఢ్
- లిబియాలోబోసర్దేశాయ్ (స్వాతంత్ర్య సమరయోధులు)

APPSC, TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JULY

(గత సంచిక తరువాయి.....)

**75.** రెండు రోజుల రోబోట్ పోటీ 'DD-Robocon ఇండియా 2024ను ఏ IIT మరియు ప్రసార భారతి నిర్వహించాయి?**
1. IIT కాన్పూర్ 2. IIT ఢిల్లీ
3. IIT బాంబే 4. IIT రూర్కీ

**76 . ఇటీవల, పాల్ కగామే ఏ దేశ అధ్యక్షుడిగా నాల్గవసారి ఎన్నికయ్యారు?**
1. రువాండా 2. కెన్యా
3. నైజీరియా 4. ఉగాండా

**77.ఇటీవల, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా మరియు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఏ దేశంలో 'అధిక సమర్థత' మలేరియా వ్యాక్సిన్, R21/Matrix-M ని ప్రారంభించాయి?**
1. మాలి 2. ఐవరీ కోస్ట్
3. ఘనా 4. నైజీరియా

**78.ఇటీవల షిల్లాంగ్‌లో ప్రారంభించబడిన 'NER-ACE'వెబ్ పోర్టల్ యొక్క ప్రాథమిక ప్రయోజనం ఏమిటి?**
1.ఈశాన్య ప్రాంతంలో పర్యాటకాన్ని ప్రోత్సహించ డానికి
2. ఈశాన్య ప్రాంతంలోని వ్యవసాయ సమాజాన్ని మరియు కొనుగోలుదారులను అనుసంధానించ డానికి
3. విద్యార్థులకు విద్యా వనరులను అందించడం
4. స్థానిక కళ మరియు చేతిపనులకు మద్దతు ఇవ్వడానికి

**79.ఇటీవల, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఏ దేశంలో స్నేహానికి చిహ్నంగా మైత్రి ఉద్యాన్ ని ప్రారంభించారు?**
1. వియత్నాం 2. ఆస్ట్రేలియా
3. మారిషస్ 4. సింగపూర్

**80.ఇటీవల, ఆసియాలో మొట్టమొదటి ఆరోగ్య పరిశోధన సంబంధిత ప్రీ-క్లినికల్ నెట్‌వర్క్ సౌకర్యం ఎక్కడ ప్రారంభించబడింది?**
1. వారణాసి, ఉత్తర ప్రదేశ్
2. ఫరీదాబాద్, హర్యానా
3. జైపూర్, రాజస్థాన్
4. ఇండోర్, మధ్యప్రదేశ్

**81. ఇటీవల, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ భారతదేశంలోని మొట్టమొదటి విదేశీ జన్ ఔషధి కేంద్రాన్ని ఏ దేశంలో ప్రారంభించారు?**
1. వియత్నాం 2. ఇండోనేషియా
3. మారిషస్ 4. మలేషియా

**82.యువకులకు ఉద్యోగ శిక్షణ మరియు స్టైఫండ్‌లను అందించడానికి ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'లడ్కా భావు' యోజనను ప్రారంభించింది?**
1. కేరళ 2. మహారాష్ట్ర
3. తెలంగాణ 4. కర్ణాటక

**83.ఇటీవల, యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎవరు తిరిగి ఎన్నికయ్యారు?**
1. ఏంజెలికా నీబ్లర్
2. మాన్‌ఫ్రెడ్ వెబెర్
3. రాబర్టా మెత్సోలా
4. మార్కస్ ఫెర్బర్

**84.వరల్డ్ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2024లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న భారతీయ ఆటగాడు ఎవరు?**
1. శౌర్య బావ
2. మొహమ్మద్ జకారియా
3. కుష్ కుమార్
4. అనాహత్ సింగ్

**85.ఇటీవల వార్తల్లో కనిపించిన 'ఆపరేషన్ నాన్హే ఫరిష్టే' ఏ సంస్థకు సంబంధించినది?**
1. DRDO
2. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్
3. ఇస్రో
4. మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ

**86. ఇటీవల వార్తల్లో కనిపించే డేవిస్ స్ట్రెయిట్ ఏ రెండు ప్రాంతాల మధ్య ఉంది?**
1. అలాస్కా మరియు రష్యా
2. గ్రీన్లాండ్ మరియు కెనడా
3. ఐస్లాండ్ మరియు నార్వే
4. సైబీరియా మరియు కెనడా

**87.ఇటీవల వార్తల్లో కనిపించిన 'MV సీ చేంజ్' అంటే ఏమిటి?**
1. ప్రపంచంలోని మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫెర్రీ
2.100% హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ప్రపంచంలోని మొట్టమొదటి వాణిజ్య ప్రయాణీకుల ఫెర్రీ
3. ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో షిప్
4. పైవేవీ లేవు

**88.ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ECLGS), ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖ యొక్క కార్యాచరణ డొమైన్‌లో ఉంది?**
1. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ



2. రక్షణ మంత్రిత్వ శాఖ
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

**89.ప్రతిష్టాత్మక సంస్థ కమిటీ ఆన్ స్పేస్ రీసెర్చ్ (COSPAR) నుండి గ్లోబల్ స్పేస్ కాన్ఫరెన్స్‌లో ఏ ఇద్దరు భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్తలు గౌరవాన్ని అందుకున్నారు?**
1. ప్రహ్లాద్ చంద్ర అగర్వాల్ మరియు అనిల్ భరద్వాజ్
2. అజయ్ కుమార్ సూద్ మరియు పవన్ కుమార్
3. లలిత అబ్రహం మరియు రాజీవ్ గౌబా
4. అశ్విన్ వాసవాడ మరియు షర్మిలా భట్టాచార్యజీ

**90 .ఇటీవల, ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ మరియు బంగ్లాదేశ్ నుండి వచ్చిన మైనారిటీ శరణార్థులకు భారత పౌరసత్వం మంజూరు చేయడానికి ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోంది?**
1. గుజరాత్ 2. రాజస్థాన్
3. మహారాష్ట్ర 4. కర్ణాటక

**91. ఇటీవల వార్తల్లో చూసిన ఆడమ్స్ బ్రిడ్జ్, ఏ రెండు నీటి వనరుల ద్వారా వేరు చేయబడింది?**
1. బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రం
2. గల్ఫ్ ఆఫ్ మన్నార్ మరియు పాక్ జలసంధి
3. ఎర్ర సముద్రం మరియు ఏడెన్ గల్ఫ్
4. గల్ఫ్ ఆఫ్ మెక్సికో మరియు కరేబియన్ సముద్రం

**92.న్యూకాజిల్ వ్యాధి కేసు తర్వాత ఇటీవల ఏ దేశం జంతు ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది?**
1. పెరూ 2. బ్రెజిల్
3. చిలీ 4. గయానా

**93.ఇటీవల వార్తలలో చూసిన మోడిఫైడ్ ఇంట్రెస్ట్ సబ్వెన్షన్ స్కీమ్ (MISS), ఏ రెండు సంస్థలచే అమలు చేయబడింది?**
1. NABARD మరియు RBI
2. RBI మరియు SEBI
3. NABARD మరియు SEBI
4. SEBI మరియు NITI ఆయోగ్

**94.ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న ప్రళయ్ క్షిపణిని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1.DRDO 2. ఇస్రో
3. జాక్సా 4. CNSA

**95.ఇటీవల, కేంద్ర బొగ్గు మరియు గనుల మంత్రి జాతీయ ల్యాండ్‌స్లైడ్ ఫోర్‌కాస్టింగ్ సెంటర్‌ను ఏ నగరంలో ప్రారంభించారు?**
1. జైపూర్ 2. భోపాల్
3. కోల్‌కతా 4. వారణాసి

**96. ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాజీవ్ గాంధీ పౌర అభయ హస్తం పథకాన్ని ప్రారంభించింది?**
1. తెలంగాణ 2. కర్ణాటక
3. మహారాష్ట్ర 4. కేరళ

**97.ఇటీవల, హార్టికల్చరల్ సైన్సెస్ రంగంలో అగ్రగామిగా పనిచేసినందుకు ఏ ఇన్‌స్టిట్యూట్ ఉత్తమ సాంకేతిక అవార్డును అందుకుంది?**
1. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సబ్‌ట్రాపికల్ హార్టికల్చర్
2. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పైసెస్ రీసెర్చ్
3. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్
4. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కాటన్ టెక్నాలజీ

**98.ఎగుమతి చేసిన ఉత్పత్తులపై సుంకాలు మరియు పన్నుల ఉపశమన (RoDTEP) పథకం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖ యొక్క WTO కంప్లైంట్ పథకం?**
1. రక్షణ మంత్రిత్వ శాఖ
2. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
3. వాణిజ్య మంత్రిత్వ శాఖ
4. ఆర్థిక మంత్రిత్వ శాఖ

**99.ఇటీవల, USAలోని న్యూపోర్ట్‌లోని అంతర్జాతీయ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఏ భారత మాజీ ఆట గాళ్ళు చేరారు?**
1. విజయ్ అమృతరాజ్ మరియు లియాండర్ పేస్
2. అజయ్ రామస్వామి మరియు రోహిత్ రాజ్‌పాల్‌జీ
3. మహేష్ భూపతి మరియు రోహన్ బోపన్న
4. కరణ్ రస్తోగి మరియు జే రాయప్ప

**100. రాపిడ్ అపోఫిస్ మిషన్ ఫర్ స్పేస్ సేఫ్టీ (RAM-SES), ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ అంతరిక్ష సంస్థకు చెందిన గ్రహ రక్షణ మిషన్?**
1. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (NASA)
2. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO)
3. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ESA)
4. జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (JAXA)

**101 ఇటీవల, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఏ భారతీయ షూటర్‌కు ఒలింపిక్ ఆర్డర్‌ను అందజేసింది?**
1. అభినవ్ బింద్రా
2. జస్పాల్ రానా
3. మను భాకర్
4. ప్రంజూ సోమాని

**102.ఇటీవల, పర్యాటక వాహనాలు చెత్త సంచులను తీసుకెళ్లడాన్ని ఏ భారతదేశంలోని రాష్ట్రం తప్పనిసరి చేసింది?**
1. అస్సాం 2. ఉత్తరాఖండ్
3. మేఘాలయ 4. సిక్కిం

**103.ఇండియన్ మారిటైమ్ సెంటర్ (IMC), ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖ యొక్క చొరవ?**
1. ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ
2. జల శాతి మంత్రిత్వ శాఖ
3. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
4. రక్షణ మంత్రిత్వ శాఖ

**104.ఇటీవల వార్తల్లో చూసిన అప్పర్ కర్నాలీ హైడ్రో-ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ ఏ దేశంలో ఉంది?**
1. భూటాన్ 2. నేపాల్
3. భారతదేశం 4. మయన్మార్

**105.ఇటీవల, ఏ దేశ శాస్త్రవేత్తలు సజీవ చర్మంతో రోబో ముఖాన్ని అభివృద్ధి చేశారు?**
1. చైనా 2. జపాన్
3. రష్యా 4. భారతదేశం

**106. ప్రతి సంవత్సరం 'జాతీయ ఆదాయపు పన్ను దినోత్సవం'గా ఏ రోజును పాటిస్తారు?**
1. 23 జూలై 2. 24 జూలై
3. 25 జూలై 4. 26 జూలై

**107. ఇటీవల వార్తల్లో కని+పించే నేషనల్ మిషన్ ఆన్ కల్చరల్ మ్యాపింగ్ (NMCM) పథకం ఏ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతుంది?**
1. ఆర్థిక మంత్రిత్వ శాఖ
2. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
3. రక్షణ మంత్రిత్వ శాఖ
4 వ్యవసాయ మంత్రిత్వ శాఖ

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 75)2 | 76)1 | 77)2 | 78)2 | 79)3 |
| 80)2 | 81)3 | 82)2 | 83)3 | 84)1 |
| 85)2 | 86)2 | 87)2 | 88)3 | 89)1 |
| 90)2 | 91)2 | 92)2 | 93)1 | 94)1 |
| 95)3 | 96)1 | 97)2 | 98)3 | 99)1 |
| 100)3 | 101)1 | 102)4 | 103)1 | |
| 104)2 | 105)2 | 106)2 | 107)2 | |

**Dr. P. Harish,**
Director
**Perfect Academy, Hyderabad.**



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

### అనాలజీ - పోలిక పరీక్ష

- అనాలజీ అంటే పోలిక అని అర్థము. ఇందులో అడిగే ప్రశ్నలలో రెండు పదాలు ఇచ్చి ఆ పదాల మధ్య ఒక సంబంధము కలిగి ఉండేటట్లు ఇస్తారు. విద్యార్థులు ఈ పదాల మధ్య సంబంధమును కనుగొని అదే సంబంధం ఉన్న పదాన్ని ఇచ్చి ఛాయిస్ నుండి గుర్తించాలి.
- అనాలజీ నుండి అడిగే ప్రశ్నల ద్వారా అభ్యర్థి ఎక్కువ పదాలను తెలుసుకొని వాటి పూర్తి అర్థాన్ని కూడా తెలుసుకుంటారు. ఈ అనాలజీ విభాగంలో ప్రశ్నలు అనేక సంబంధాలపై అడిగే అవకాశం ఉంది. వీటిని అన్నింటినీ వివరించాలంటే చాలా కష్టంగా ఉంటాయి. కాబట్టి విద్యార్థులు జాగ్రత్తగా అన్నింటినీ క్లియర్‌గా అర్థం చేసుకోవాలని కోరుచున్నాము.
- అనాలజీలో చాలా రకాలుగా ప్రశ్నలు-జవాబులు ఇస్తున్నారు.

ఉదా: రోగి : డాక్టర్ :: విద్యార్థి: ?

- ఇలాగ సంబంధమును జాగ్రత్తగా గుర్తు పెట్టుకోవాలి. రోగికి డాక్టర్ ఎలా అవసరం అవుతాడో అలాగే విద్యార్థికి టీచర్ అంతే అవసరం.
- ఒక ప్రశ్నలో అనాలజీ వివిధ సంబంధాలను తెలియజేస్తుంది.

పనివాడు -- పనిముట్ల సంబంధము.


గమనిక : ఇందులో వృత్తిపనివారు ఉపయోగించే వివిధ రకములైన పనిముట్ల యొక్క సంబంధాలపై ప్రశ్నలు అడుగుతారు. దీనికోసం విద్యార్థులు వివిధ రకాల పనివారు వాడే పనిముట్ల గురించి పూర్తిగా తెలుసుకోవాలి.

ప్రశ్న : టైలర్‌కి సూది అవసరం. శిల్పికి ఏది అవసరం?
ఎ. పార బి. ఉలి
సి. విగ్రహం డి. రాయి
జవాబు : (బి) ఉలి
వివరణ : ఇక్కడ టైలర్ వృత్తిపరంగా బట్టలు కుట్టుటకు సూది వాడతాడు. అదే విధంగా శిల్పి విగ్రహాలను చెక్కుటకు ఉలిని ఉపయోగిస్తాడు.

ప్రశ్న : రైతుకు నాగలి అవసరం. అలాగే డాక్టర్ కు?
ఎ. డబ్బులు బి. దుస్తులు
సి. మందులు డి. స్టెతస్కోపు
జవాబు : (డి) స్టెతస్కోపు
వివరణ : వృత్తిపరంగా రైతు తన పొలమును దున్నుటకు నాగలి వాడతాడు. అలాగే డాక్టర్ కూడా రోగిని పరీక్షించుటకు మొదట స్టెతస్కోపును వాడతాడు.

ఉద్యోగి -- కార్యాలయ సంబంధము.

గమనిక : ఇందులో ఉద్యోగి మరియు అతను పనిచేయు కార్యాలయం మధ్య సంబంధముపై ప్రశ్నలు ఉంటాయి. విద్యార్థులు వివిధ ఉద్యోగులు పనిచేయు కార్యాలయాలపై అవగాహన కలిగి ఉండాలి.




ప్రశ్న : ఫ్యాక్టరీకి కార్మికుడు మరియు ల్యాబరేటరీకి ?
ఎ. శాస్త్రవేత్త బి. డాక్టర్
సి. ఉద్యోగి డి. అటెండర్
జవాబు : (ఎ) శాస్త్రవేత్త.
వివరణ : ఫ్యాక్టరీలో కార్మికులు పనిచేస్తారు. అలాగే ల్యాబరేటరీలో శాస్త్రజ్ఞులు పనిచేస్తారు.

ప్రశ్న : మెకానిక్ - గ్యారేజి, అయితే ................ బ్యూటీపార్లర్.
ఎ. ఆఫీసర్ బి. బ్యుటీషియన్
సి. గుమస్తా డి. డ్రైవర్.
జవాబు : (బి) బ్యుటీషియన్
వివరణ : మెకానిక్ గ్యారేజీలో పనిచేస్తాడు. అలాగే బ్యూటీషియన్ బ్యూటీపార్లర్‌లో పనిచేస్తాడు.

పనిరకం - అది చేసే పని సంబంధము.

ప్రశ్న : రాయడానికి కలం, అలాగే తవ్వడానికి - ?
ఎ. గొడ్డలి బి. సుత్తి
సి. పార డి. గడ్డపార
జవాబు : (డి) గడ్డపార.
వివరణ : రాయడానికి కలం అవసరం అయితే తవ్వడానికి గడ్డపార అవసరం.

ముఖ్యమైన ప్రదేశము - సంబంధము

గమనిక : ప్లేస్ రిలేషన్‌షిప్‌కు సంబంధించినవి.

ప్రశ్న : తాజ్‌మహల్‌కు ఆగ్రా, అలాగే చార్మినార్ కు ?
ఎ. బెంగుళూరు బి. హైదరాబాద్
సి. చెన్నై డి. బొంబాయి.
జవాబు : (బి) హైదరాబాద్.
వివరణ : తాజ్‌మహల్ అనేది ఆగ్రాలో ఉంది. అదేవిధంగా చార్మినార్ అనేది హైదరాబాద్‌లో ఉంది.

ప్రశ్న: కర్ణాటక - బెంగుళూరు అయితే ఆంధ్రప్రదేశ్‌కు ?
ఎ. అమరావతి బి. విజయవాడ
సి. వరంగల్ డి. విశాఖపట్నం.
జవాబు : (ఎ) అమరావతి
వివరణ : కర్ణాటక రాజధాని బెంగుళూరు అయితే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అవుతుంది.

సీక్వెన్స్ రిలేషన్‌షిప్‌కు సంబంధించినవి.

ప్రశ్న : మార్చినెల తర్వాత ఏప్రిల్ అయితే బుధవారము తరువాత వారం ?
ఎ. శనివారము బి. ఆదివారము
సి. సోమవారము డి. గురువారము.
జవాబు : (డి) గురువారము
వివరణ : మార్చి నెల తరువాత ఏప్రిల్ వస్తుంది అలాగే బుధవారము తరువాత గురువారము వస్తుంది.

ప్రశ్న : నవంబర్‌కి డిసెంబరు, ఆదివారమునకు ?
ఎ. శనివారము బి. సోమవారము
సి. మంగళవారము డి. శుక్రవారము.
జవాబు : (బి) సోమవారము
వివరణ : నవంబర్ తరువాత డిశెంబరు వస్తుంది అలాగే ఆదివారము తరువాత సోమవారము వస్తుంది.

ఇన్‌స్ట్రుమెంట్ మరియు మెజర్‌మెంట్ రిలేషన్‌షిప్

ప్రశ్న :- స్పీడో మీటర్ : స్పీడ్ :: బారోమీటర్ : ?
ఎ. శక్తి బి. ఉష్ణోగ్రత
సి. పీడనం డి. బలము
జవాబు : (సి) పీడనము
వివరణ : వేగమును స్పీడోమీటర్‌చే కొలుస్తారు. అదేవిధముగా పీడనమును బారోమీటరుతో కొలుస్తారు.

ప్రశ్న : విస్కోమీటరు : విస్కోసిటీ :: కెలోరీమీటర్ : ?
ఎ. ఉష్ణము బి. బలము
సి. శక్తి డి. కరెంటు
జవాబు : (ఎ) ఉష్ణము
వివరణ : విస్కోసిటీని విస్కోమీటర్ ద్వారా కొలుస్తారు. అదేవిధముగా ఉష్ణమును కెలోరీమీటరు ద్వారా కొలుస్తారు.

కాజ్ మరియు ఎఫెక్ట్ రిలేషన్‌షిప్

ప్రశ్న : పరుగెత్తుట : అలుపు మరియు ఆకలి : ............?
ఎ. త్రాగుట బి. ఉపవాసము
సి. తినుట డి. ఏదీకాదు
జవాబు : (బి) ఉపవాసం
వివరణ : పరుగెత్తుట వల్ల అలుపు వస్తుంది. అదేవిధముగైవ ఉపవాసము వల్ల ఆకలేస్తుంది.

ఆంటనిమ్ రిలేషన్‌షిప్ (వ్యతిరేక సంబంధము)

ప్రశ్న : ప్రశాంతత : కోపము మరి చల్లదనమునకు?
ఎ. చేదు బి. వెచ్చదనము
సి. తీపు డి. వగరు
జవాబు : (బి) వెచ్చదనము.
వివరణ : ప్రశాంతతకు కోపం వ్యతిరేకపదం అయితే చల్లదనమునకు వ్యతిరేకపదము వెచ్చదనము



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### వాతావరణం - గాలి

**1. గాలి నిరంతరం కదులుతూ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వీస్తూ ఉండటానికి కారణం**
ఎ. భూ ఆకర్షణ శక్తి బి. భూభ్రమణం
సి. భూ పరిభ్రమణం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి


**2. భూమి, సూర్యుని చుట్టూ పరిభ్రమించడం వలన అక్షం వంగి ఉండడం వలన ఏర్పడేవి?**
ఎ. కాలాలు బి. ఋతువులు
సి. అక్షాంశాలు డి.రేఖాంశాలు
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**3. గాలిలో ఉన్నటువంటి వాయువులు**
ఎ. నత్రజని బి. ఆక్సిజన్
సి.కార్బన్ డై ఆక్సైడ్ డి.నీటి ఆవిరి
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ, బి మరియు సి
4. ఎ,బి,సి మరియు డి

**4. భూమి నుండి పైకి వాతావరణ ఆవరణల సరైన ఆరోహణ క్రమం ఏది?**
1. ఎక్సో > థర్మో > మిసో > ట్రోపో > స్ట్రాటో
2. మిసో < స్ట్రాటో < ట్రోపో < థర్మో < ఎక్సో
3. ట్రోపో < స్ట్రాటో < మీసో < థర్మో < ఎక్సో
4. ట్రోపో > స్ట్రాటో > మిసో > థర్మో > ఎక్సో

**5. క్రింది వాటిని జతపరచుము**

| గాలి | గుర్తులు |
| --- | --- |
| 1. తూర్పు నుండి పశ్చిమ దిశగా వీస్తే | ఎ. |
| 2. పడమర నుండి తూర్పు దిశగా వీస్తే | బి. |
| 3. దక్షిణం నుండి ఉత్తరం దిశగా వీస్తే | సి. |
| 4. ఉత్తరం నుండి దక్షిణం దిశగా వీస్తే | డి. |



1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ




4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**6. క్రింది వానిలో గాలితో పనిచేయని వాయిద్యం ఏది?**
1. మౌత్ ఆర్గాన్ 2. సన్నాయి
3. విజిల్ 4. ఫ్యాన్

**7. ఉష్ణోగ్రత, పీడనం, అవపాతం తదితర అంశాలు కొద్ది గంటలు లేదా ఒక రోజుకు తెలియజేస్తే?**
1. శీతోష్ణస్థితి 2. వాతావరణం
3. మెటియోరాలజీ 4. క్లైమోటాలజీ

**8. క్రింది వాటిని జతపరుచుము.**
1. ఆకాశం మబ్బులతో ఉంటే ఎ.
2. ఎండగా ఉంటే బి.
3. వర్షం పడితే సి.
4. వడగళ్ళ వానపడితే డి.



1. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**9. వాతావరణం దేనిద్వారా వేడెక్కుతుంది?**
1. సౌరశక్తి
2. ఉష్ణోగ్రత ద్వారా 3. సూర్యపుటం ద్వారా
4. ట్రోపో ఆవరణం

**10. గాలిలో ఉండే వాయువులు అవరోహణ క్రమంలో గుర్తించండి?**
1. నత్రజని, కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్
2. నత్రజని, ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్
3. కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్, నత్రజని
4. ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని

**11.భూమి పైన అధిక సౌరశక్తిని పొందే ప్రాంతం ఏది?**
ఎ. భూమధ్య రేఖ
బి. ధృవాలు సి. మంచుప్రాంతం
డి. ఉప ఆయన రేఖ ప్రాంతం
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. సి మరియు డి

**12. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : మానవులు భూమి పైన ఉన్న ఆవరణలో నివసిస్తున్నారు.
కారణం (ఆర్) : ట్రోపో ఆవరణంలో గాలి, ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్, నీటి ఆవిరి ఉంటాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ
3. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.
4. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు.

**13. ఏ ఆవరణములో భూమి నుండి పైకి పోయే కొలది ఉష్ణోగ్రత తగ్గుతుంది?**
1. స్ట్రాటో ఆవరణం 2. మిసో ఆవరణం
3. ట్రోపో ఆవరణం 4. థర్మో ఆవరణం

**14.క్రింది వానిలో వాతావరణంలో మార్పులకు కారణాలు**
ఎ. గాలి బి. సముద్రాలు
సి. నదులు డి. చెట్లు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు :**
1)4, 2)2, 3)4, 4)3, 5)1, 6)4,
7)2, 8)3, 9)1, 10)2,
11)1, 12)2, 13)3, 14)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 20 - జనవరి 26**

- అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు. భారత కాల మానం ప్రకారం జనవరి 20 రాత్రి 10.30 గంటలకు ట్రంప్‌తో యూఎస్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణం చేయించారు.
- అమెరికా రక్షణ మంత్రి(డిఫెన్స్ సెక్రటరీ)గా పీట్ హెగ్సెత్ ఎన్నికయ్యారు. రక్షణ మంత్రిగా పీట్ హెగ్సెత్ పేరును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుగానే ఎంపిక చేసినప్పటికీ లైంగిక దాడి, మద్యపాన వ్యసనం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెగ్సెత్ ఎన్నికపై సెనేట్‌లో 50 శాతం అనుకూలంగా, 50 శాతం వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయి. ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ ఓటుతోహెగ్సెత్ గెలిచారు.
- తన డిప్యూటీ ప్రెస్ సెక్రటరీగా ఇండియన్-అమెరికన్ కుష్ దేశాయ్‌ని ట్రంప్ నియమించారు.
- శ్రీలంక మాజీ దేశాధ్యక్షుడు మహింద రాజపక్స కుమారుడు యోషితా రాజపక్సను అవినీతి కేసులో అరెస్టు చేశారు.
- డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిలో కొనసాగి ఉంటే, ఉక్రెయిన్‌తో యుద్ధం జరిగి ఉండేది కాదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు.
- స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పిస్తూ థాయ్‌లాండ్ ప్రభుత్వం ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి.
- ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి చైనా దిగుమతులపై పది శాతం సుంకాన్ని విధించాలని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరించుకున్నట్లు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు.
- ట్రంప్ సతీమణి, అమెరికాకు కాబోయే ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ సొంతంగా ఓ క్రిప్టో కరెన్సీ టోకెన్ జారీచేశారు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్-డిసెంబర్ వరకూ) అమెరికాకు భారత్ ఎగుమతులు 5.57% పెరిగి రూ.59.93 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.
- 2008 నవంబర్ 26న జరిగిన ముంబై దాడి దోషి పాకిస్థాన్ సంతతి ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది.

## రాష్ట్రీయం

**జనవరి 20 - జనవరి 26**

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ , డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు ప్రమాణం చేశారు.
- పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన తెలుగు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు అభినందనలు తెలిపారు.
- ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో పోలీసుల కాల్పుల్లో మావోయిస్టు చలపతి మృతి చెందారు
- జానపద సాహిత్య పరిశోధకులు, సాహితీవేత్త ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు(90) కన్నుమూశారు.
- తెలంగాణలో యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
- రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు పథకాలను ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.
- పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్‌రాజ్ రిపబ్లిక్ డే వేడుకలలో రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు.

## జాతీయం


**జనవరి 20 - జనవరి 26**

- రిపబ్లిక్ డే వేడుకలలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్ , ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి
- కోల్‌కతాలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో సైనిక దళానికి చెందిన రోబోటిక్ శునకాలు 'మ్యూల్' (మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్) కవాతు చేశాయి.
- ప్రముఖ గుండె శస్త్ర చికిత్స నిపుణుడు కేఎం చెరియన్(80) కన్నుమూశారు. దేశంలో 50 ఏళ్ల క్రితం గుండెకు తొలి కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ (ధమనుకు సంబంధించిన సర్జరీ) చేసిన వైద్యుడిగా చెరియన్ ఘనత సాధించారు.
- దేశ రెండోఅత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారానికి ఏడుగురు, మూడో అత్యున్నత పురస్కారమైన పద్మభూషణ్‌కు 19 మంది ఎంపికయ్యారు.



- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పోలీస్, అగ్నిమాపక, పౌర భద్రత రంగాలకు చెందిన 942 మందికి గ్యాలంట్రీ, సర్వీస్ పతకాలు ప్రకటించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాయుధ దళాలు, కేంద్ర సాయుధ దళాలకు చెందిన 93 మందికి శౌర్య పురస్కారాలను ప్రకటించారు.
- దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న నేరుగా ఖాతాల్లోకి నగదు జమ లాంటి పథకాలు ఆయా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బ తీయవచ్చునని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) చేసిన సర్వే హెచ్చరించింది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించారు ఇస్రో సాధించిన విజయాలు, క్రీడాకారుల ప్రదర్శనను రాష్ట్రపతి ప్రశంసించారు.
- ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో నటి మమత కులకర్ణి
- 'సైక్లోన్ మ్యాన్ ఆఫ్ ఇండియా', ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్రకు అమెరికన్ మెటియరలాజికల్ సొసైటీకి చెందిన సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ యాక్టివిటీస్ కమిషన్ ఔట్‌స్టాండింగ్ సర్వీస్ అవార్డ్, 2025ను అందజేసింది.
- ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్-2025లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ) టాప్-100లో ఉంది.
- హైదరాబాద్‌లోని భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ప్రతిష్ఠాత్మక సుభాష్ చంద్రబోస్ ఆప్దా ప్రబంధన్ పురస్కార్-2025కు ఎంపికైంది.
- రామేశ్వరం ద్వీపాన్ని.. ప్రధాన భూభాగంతో కలిపే కొత్త పంబన్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది.
- దేశంలో ఓటర్ల సంఖ్య 96.88 కోట్ల నుంచి 99.1 కోట్లకు పెరిగింది
- జాతీయ ఆరోగ్య మిషన్‌ను మరో ఐదేళ్ల పాటు కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్‌లో (ఆపరేషన్ కగార్) అగ్రనేత చలపతి సహా 18 మంది మావోలు హతమయ్యారు





# విద్య, ఉద్యోగ సమాచారం

**గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిష్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన ఉంటుంది. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు.

**ఈఎంఆర్ఎస్ఎస్ సెలెక్షన్ టెస్ట్**

తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్‌టీ)- 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023-24 లేదా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటివద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లి దండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012




నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షల్లో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

**ప్రవేశ పరీక్ష విధానం..**

ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అర్థమెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు.

ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

**సివిల్ సర్వీసెస్ (సీఎస్ఈ) 2025 నోటిఫికేషన్**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) 2025, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఎగ్జామినేషన్ 2025లకు నోటిఫికేషన్, విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ కేంద్ర సర్వీసులకు చెందిన 979 సివిల్ సర్వీసెస్ పోస్టులను ఈ ఏడాది నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. వీటితోపాటు 150 ఐఎఫ్ఎస్ సర్వీస్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటన జారీ చేశారు. డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్- 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట విభాగాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయసు వయసు 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 22, 2025వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 11, 2025వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు.

ప్రిలిమ్స్, మెయిన్స్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సివిల్ సర్వీసెస్ పోస్టులకు, ఫారెస్ట్ సర్వీస్‌లకు రెండింటికీ కలిపి ఒకే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్షలు మాత్రం వేర్వేరుగా వేరే తేదీల్లో నిర్వహిస్తారు.

**ప్రిలిమ్స్ పరీక్ష విధానం..**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఫారెస్ట్ సర్వీస్ పోస్టులకు ప్రిలిమినరీ పరీక్షల్లో మొత్తం రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 2 గంటల్లో 200 మార్కులకు నిర్వహిస్తారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరుగుతాయి. రెండు పేపర్లలో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ టైప్ తరహాలో ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్ పరీక్ష రాసేందుకు అనుమతిస్తారు.